# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

బుధవారం । 24 । ఏప్రిల్ । 2024 పేజీలు: 5


## మట్టిని అక్రమంగా తరలిస్తే క్రిమినల్ కేసులు

**అధికారులు విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని ఆదేశాలు**

**జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు**



సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లాలో చెరువుల్లో అక్రమంగా మట్టిని తరలిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట రావు హెచ్చరించారు.జిల్లాలో అక్రమంగా చెరువుల నుండి మట్టి తరలించడం పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు వెళ్లడంతో మంగళవారం తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. రెవెన్యూ, ఇరిగేషన్,పంచాయతీ శాఖల సమన్వయంతో అక్రమ మట్టి తరలింపు అడ్డుకుంటామన్నారు.జిల్లాలో అక్రమంగా మట్టి తరలిస్తే ఉపేక్షించేది లేదని,భాద్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్, మైనింగ్ శాఖల అధికారులు విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.



## రామ భక్తికి, స్వామి భక్తికి ఆదర్శప్రాయుడు

# హనుమంతుడు

**ఎమ్మెల్యే బిఎల్ఆర్**

**మిర్యాలగూడ లో ఘనంగా హనుమత్ జయంతి వేడుకలు..**

**ముఖ్య అతిథిగా వీరధర్మజ పీఠాధిపతి**

మిర్యాలగూడ, ఏప్రిల్ 23, ( ప్రజా జ్యోతి ): రామభక్తికి, స్వామి భక్తికి ఆదర్శప్రాయుడు ఆంజనేయ స్వామి అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ )అన్నారు. మంగళవారం హనుమత్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని విశ్వహిందూ పరిషత్, హిందూ వాహిని సంస్థల ఆధ్వర్యంలో పట్టణంలోని శాంతినగర్ లో నెలకొన్న ఆంజనేయస్వామి ఆలయంలో హనుమత్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదులు గా ఎమ్మెల్యే ..మిగతా 2లో



## రఘువీర్ నామినేషన్‌కు తరలి రావాలి

**మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి**



హాలియా,ఏప్రిల్23(ప్రజా జ్యోతి):పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కుందూరు రఘువీర్ రెడ్డి బుధవారం నల్లగొండ కలెక్టరేట్ లో నామినేషన్ కార్యక్రమం జరగనుంది.ఇట్టి కార్యక్రమానికి అనుముల మండలం కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు మండల కమిటీ బాధ్యులు గ్రామ కమిటీ అధ్యక్షులు అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి కోరారు.మే 13న జరగనున్న పోలింగ్ సందర్భంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తమ ఓటు హక్కు వినియోగించుకోవడమే కాకుండా ఓటర్లను చైతన్య పరుస్తూ ఓటును వేయించాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందని తెలిపారు. నల్లగొండ పార్లమెంట్ స్థానాన్ని కుందూరు రఘువీర్ రెడ్డి దేశంలోనే అత్యధిక మెజార్టీతో విజయం సాధించనున్నారని పేర్కొన్నారు.

## రైల్వే స్టేషన్‌లో అక్రమంగా తరలిస్తున్న 96 బాటిళ్ల మద్యం పట్టివేత



మిర్యాలగూడ, ఏప్రిల్ 23, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ రైల్వే స్టేషన్లో అక్రమంగా తరలిస్తున్న 96 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు జి ఆర్ పి ఎస్ ఐ కే.సాలకమ్మ తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ లో భాగంగా మంగళవారం స్టేషన్ లో తనిఖీలు నిర్వహిస్తుండగా ఆంధ్ర కు తరలించేందుకు సిద్ధంగా ఉన్న 96 మెన్షన్ హౌస్ బాటిల్లను పట్టుకున్నామని వాటి విలువ సుమారు 16 వేల రూపాయలు ఉంటుందని తెలిపారు. పట్టుకున్న బాటిల్లను ఎక్సైజ్ ఎస్సై రాఘవేందర్ గౌడ్ కి అప్పగించినట్లు తెలిపారు. వారి వెంట జి అర్ పి కానిస్టేబుల్ పి వెంకన్న, ఆర్పిఎఫ్ కానిస్టేబుళ్లు అశ్విని కుమార్, కరుణాకర్ తదితరులున్నారు.



## రామ భక్తికి, స్వామి భక్తికి ఆదర్శప్రాయుడు

# హనుమంతుడు

మొదటి పేజీ తరువాయి...

బిఎల్ఆర్ తో పాటు,సిద్దిపేట జిల్లాకు చెందిన శ్రీ వీర ధర్మజ పీఠాధిపతి గురూజీ వీరధర్మజ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. హనుమంతుని యొక్క గుణగణాలను, శక్తి యుక్తులను వెల్లడించారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ తో కలిసి హనుమంతుడి భారీ విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భారీ ఎత్తున చేరుకున్న భక్తులు, హిందూ వాహిని, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తల ఆధ్వర్యంలో పట్టణంలోని పురవీధుల గుండా హనుమత్ విగ్రహ శోభాయాత్రని శోభాయ మానంగా వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సాదినేని శ్రీనివాసరావు, పురుషోత్తం రెడ్డి, హనుమంత్ రెడ్డి, గంజి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో పశు యాజమాన్యంపై అవగాహన కార్యక్రమము



కోదాడ రూరల్ ఏప్రిల్ 23 ( ప్రజా జ్యోతి): కోదాడ మండలం ఎర్రవరం గ్రామములో పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో వేసవిలో పశు యాజమాన్య పై రైతులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి డా. నాగేంద్ర బాబు మాట్లాడుతూ పాడి రైతులు ఈ వేసవిలో పాడి పశువుల సంరక్షణ లో కొన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. గేదెలను మేతకుఉదయం 11గంటల వరకు సాయంత్రం ఐదు నుండి 8గంటల వరకు మేతకు తీసుకు వెళ్లాలని సూచించారు వేసవి లో తీవ్ర ఉష్ణోగ్రత లు ఉన్నందున గేదెలను తడపటం కడగటం మరియు వాటికి తాగునీరు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలనీ పేర్కొన్నారు పాడి గేదలు, సంకరజాతి ఆవులు, దూడలు వంటి ఖరీదైన ఆవులను మధ్యాహ్నవేళలో చల్లని పాకలలో చెట్ల నీడల్లో ఉంచాలి. రాత్రి వేళలో పశువులను ప్రధాన రహదారులపై వదిలినట్లయితే రోడ్డు ప్రమాదాలను జరిగే అవకాశం ఉందని తెలిపారు.కావున రైతులు వేసవి లో పశు సంరక్షణ కోసం తగిన జాగ్రత్తలు పాటించాలి కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు నెట్టం నాగయ్య,కోదండ రామయ్య, నాగుల్ మీరా, ఈరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## బుసిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంచినీళ్ళు మజ్జిక పంపిణి



పెద్దవూర ఏప్రిల్ 23 ( ప్రజాజ్యోతి) : మండల కేంద్రంలోని , పొట్టెవానితండ గ్రామంలోని కోటమైసమ్మ తల్లి పునః ప్రతిష్టాపన మరియు నాభిశిల బొడ్రాయి మహోత్సవం సందర్భంగా బొడ్రాయి కమిటీ కోరిక మేరకు మరియు వినోద్ అడగ్గానే బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి వారి ఆధ్వర్యంలో మంచినీళ్ళు మరియు మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో పొట్టెవానితండ గ్రామస్తులు తదితరులు పలువురు పాల్గొని జయప్రదం చేయడం జరిగింది.

# ప్రజా సమస్యల పరిష్కారం కావాలంటే ఏండి జహంగీర్ గెలిపించుకోవాలి

జిట్ట నగేష్



చిట్యాల ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి): నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పని చేసే భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి యం డి జహంగీర్ ను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ విజ్ఞప్తి చేశారు. నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మండలం తాళ్ళవెళ్ళంల గ్రామంలో మంగళవారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను, హమాలీలను, వ్యవసాయ కార్మికులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. త్రాగు, సాగు నీటి శాశ్వత పరిష్కారం చేయలేని రాజకీయ పార్టీలకు ఈ పార్లమెంటు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు.కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పేదలను మరింత పేదలుగా మారుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు నకిరేకంటి రాములు, గ్రామ శాఖ కార్యదర్శి పామనుగుళ్ళ దశరథ, పార్టీ, ప్రజా సంఘాల నాయకులు కొమ్మనపల్లి గోపాలు, కోగూర మారయ్య, ఏర్పుల పర్వతాలు, పామనుగుళ్ళ అంజయ్య, కొమ్మనపల్లి కుమార్, అనంతుల అలివేలు, నకిరేకంటి రమణమ్మ, యాదమ్మ, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



## వేసవి సెలవులు వినియోగించుకోవాలి

సెక్టోరియల్ ఆఫీసర్ వీరయ్య

హాలియా ఏప్రిల్23(ప్రజా జ్యోతి) : విద్యార్థులు వేసవి సెలవులను వృధా చేయకుండా వినియోగించుకోవాలని సెక్టోరియల్ ఆఫీసర్ వీరయ్య చెప్పారు. మంగళవారం పాఠశాలలకు చివరిదినం సందర్భంగా అనుముల ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశానికి హాజరై విద్యార్థులకు తల్లిదండ్రులకు వేసవి సెలవుల వినియోగంపై చక్కని అవగాహన కల్పించారు.పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రులు కృషి చేయాలని కోరారు.పాఠశాలను తన తోటి ఉపాధ్యాయుల సహకారంతో ఉత్తమ విద్యాబోధనను అందిస్తున్న ప్రధానోపాధ్యాయులు చంద్రుడు నాయక్ ను అభినందించారు. అనంతరం విద్యార్థులకు పురోగతి నివేదికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ నాగలక్ష్మి,ఉపాధ్యాయులు లోక్యానాథ్,వెంకటేశ్వర్లు,నిర్మల, మధుసూదన్,రజిత,సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వరవర రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు

వైభవంగా కళ్యాణం



కోదాడ టౌన్ ఏప్రిల్ 23 ( ప్రజా జ్యోతి): కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామంలో శ్రీ వరవర రంగనాయక స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు దేవాలయ అధ్యక్షులు ఇర్ల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం దేవాలయంలో మంగళ స్నానం కార్యక్రమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి చుట్టుపక్కల అన్ని గ్రామాల ప్రజలు ఇతర జిల్లాల నుండి కూడా తరలివచ్చారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా దేవాలయ అధ్యక్షులు మాట్లాడుతూ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 22వ తేదీన మొదలై 24వ తేదీ వరకు కొనసాగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి మహిళ కబడ్డీ పోటీలు, పురుషుల కబడ్డీ పోటీలు, ముగ్గుల పోటీలు, బాలనాగమ్మ పౌరాణిక నాటకం, ట్రాక్టర్ ట్రక్ రివర్స్ పోటీలు, .. నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నేడు అన్నదాన కార్యక్రమం భారీ ఎత్తున కొనసాగుతుంది అని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో తాజా మాజి సర్పంచ్ పొట్టా శ్రీ విజయ కిరణ్, ఎంపీటీసీ సింగారెడ్డి హిమబిందు సుమన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఈర్ల అన్నపూర్ణ సీతారాంరెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు కంపసాటి నాగేశ్వరరావు, సాయిని సీతయ్య, కుక్కడపు గురవయ్య, లింగంపల్లి భిక్షం, బిల్గూరు సైదులు, ఉల్లి నాగలక్ష్మి, వీరబాబు, ఈవో చలపతి, చిన్న కోటయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.





## చిన్నారులను ఆశీర్వదించిన మంత్రి, ఎమ్మెల్యే

చిట్యాల ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి): నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయపల్లి వెంకన్న కుమారుల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంలు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ముందుగా మంత్రికి ఎమ్మెల్యేకి మండల కమిటీ నాయకులు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, జిల్లా కాంగ్రెస్ నాయకులు దేవదాస్, కంచర్ల వెంకటరెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పొట్టకూటికి వచ్చిన వ్యక్తి అదృశ్యం



అనంతగిరి ఏప్రిల్ 23( ప్రజా జ్యోతి): పొట్టకూటి కోసం జెసిబి బండి పనులకు వచ్చి అదృశ్యమైన ఘటన అనంతగిరి మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..అయ్యన్నగారి స్వామి అను వ్యక్తి సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలం మరియు గ్రామానికి చెందిన వ్యక్తి జీవనోపాధి కోసం వచ్చి మండల కేంద్రంలో నివాసం ఉంటూ జెసిబి బండి పనుల నిమిత్తం పాలారం తండ లో పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడని అన్నారు. రోజువారిగానే సోమవారం పాలారం తండకు వెళ్లి పనులు ముగించుకొని అనంతగిరి లోనే తన రూమ్ లోకి వచ్చి బయటకు వెళ్లిన వ్యక్తి తిరిగి రాలేదన్నారు. అతని భార్య కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.

## గురుకుల పాఠశాలకు ఎంపికైన విద్యార్థులను అభినందించిన ప్రధానోపాధ్యాయులు



చిట్యాల ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి): చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో శివనేని గూడెం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 2024-25 సంవత్సరముగాను ఐదవ తరగతి కోరకు గురుకుల ప్రవేశ పరీక్ష లో ముగ్గురు విద్యార్థులు కట్టంగూరు గురుకుల పాఠశాలకు ఎంపిక ఆవ్వడం జరిగింది ఎంపికైన విద్యార్థులను రుద్రవరం నక్షత్ర, రుద్రవరం నిత్యశ్రీ,రుద్రవరం మోక్షిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండ మోహన్ రెడ్డి పగిడిపాటి నరసింహ నర్రా నరేందర్ రెడ్డి సలివోజు వెంకటాచారి విద్యార్థిలను అభినందించడం జరిగింది.

# విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో వీర హనుమాన్ విజయ యాత్ర

**ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీ శ్రీ శ్రీనివాస నంద స్వామి**

దేవరకొండ ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి ) దేవరకొండ పట్టణంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షతన వీర హనుమాన్ యాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ శ్రీ శ్రీనివాస నంద స్వామి, పాల్గొని వారు మాట్లాడుతూ మన హిందూ దేవాలయాల పైన మన హిందువుల పైన మన హిందూ అక్కాచెల్లెళ్ల పైన ఈరోజు భారతదేశంలో కాంగ్రెస్ పాలిత ప్రాంతాల్లో రకరకాల దాడులు మనము కల్లారా చూస్తున్నాము ఈ దాడులను ఎదురుకోవాలంటే మన హిందువుల్లో చైతన్యవంతం రావాలని వారన్నారు ప్రతి యువకుడు ఈరోజు హనుమంతుని ఆదర్శంగా తీసుకొని ధర్మరక్షణకై కంకణ బద్ధులై ఈ దేశ హిందూ



ధర్మరక్షణకు కొరకు పనిచేయాలని వారు సూచించారు. అనంతరం వీర హనుమాన్ విజయ యాత్ర అని ప్రారంభించి దేవరకొండ పట్టణంలో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గుంటూజ రామకృష్ణ , కార్యదర్శి బాల లింగయ్య దేవాలయ అధ్యక్షులు బూసరాజు గిరి ,



విగ్రహ దాత బండారు కొండయ్య , కొప్పు రాజు ముంత రామకృష్ణ, బజరంగ్దళ్ పట్టణ అధ్యక్షులు ఐతరాజు శ్యామ్, పులికరం గణేష్ , తాటిశెట్టి సుదర్శన్ కల్లాల సంతోష్ రెడ్డి ఉప్పల శ్రీనివాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్ , తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా విగ్రహాల ప్రతిష్ఠా మహోత్సవము



మఠంపల్లి ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి: మఠంపల్లి మండలం గుండ్ల పల్లి గ్రామంలో స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీమత్ క్రోధి నామ సం৹ఎర చైత్ర బహుళ ప్రతిపత్ బుధవారం ఉ□ 10-36 ని□లకు స్వాతి నక్షత్రయుక్త మిథున లగ్న పుష్కరాంశమునందు గ్రామంలో నూతనముగా నిర్మాణము గావించబడిన దేవాలయములనందు శ్రీ సీతా, లక్ష్మణ,హనుమత్ జీవధ్వజ, విమానశిఖర ద్వారపాలక ప్రపత్యాంజనేయ స్వామి సహిత శ్రీ కోదండరామచంద్రస్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ మరియు శ్రీ నందీశ్వర,జీవధ్వజ,త్రిశూల శిఖర, నవగ్రహ,సుబ్రహ్మణ్య, మహిషాసురమర్ధిని,సహిత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ శ్రీ మహాగణపతి,శ్రీరమా సహిత శ్రీ సత్యనారాయణ స్వామి వార్ల విగ్రహ ప్రతిష్టా మహోత్సవములు ఘనంగా నిర్వహించారు.ఈ ప్రారంభ మహోత్సవ ఉత్సవంలో బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి దంపతులు, గుండ్లపల్లి ఎంపిటిసి గుండా బ్రహ్మారెడ్డి దంపతులు, మాజీ సర్పంచ్ సుదర్శన్, గ్రామ ప్రజలు పాల్గొని ప్రత్యేక పూజలు చేయడం జరిగింది.



# రఘువీర్ రెడ్డి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**ఉట్కూరి వేమన్ రెడ్డి**

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 23 ,ప్రజా జ్యోతి: నల్లగొండ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కుందూరు రఘువీర్ రెడ్డి నల్లగొండ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ఉదయం 10:30 గంటలకు వేయబోయే నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కొండమల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.కుందూరు రఘువీర్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరచడానికి దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్ నాయకత్వంలో కొండమల్లేపల్లి మండల ఎంపీపీ , జడ్పిటిసి , పిఎసిఎస్ చైర్మెన్,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎంపీటీసీ లు, మాజి సర్పంచ్ లు, మహిళ కాంగ్రెస్,యూత్ కాంగ్రెస్, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు,కార్యకర్తలు స్వచ్ఛందంగా హాజరై విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో తెలిపారు.





# నేటి నుండి పాఠశాలలకు వేసవి సెలవులు

**విద్యార్థులకు ప్రగతి పత్రాలు అందజేత**

కొండ మల్లేపల్లి, ఏప్రిల్ 23, ప్రజా జ్యోతి: కొండ మల్లేపల్లి పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అందు చివరి పని దినం సందర్భంగా పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు ప్రగతి పత్రాలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చేరుపల్లి శ్రీనివాసులు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు వేసవి సెలవులను, తమ యొక్క సమయాన్ని ఆటపాటలతో పాటుగా చదువు మీద కూడా శ్రద్ధ వహించాలి అని, ప్రకృతి,పర్యావరణం మీద విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సముద్రాల శ్రీనయ్య, కొర్ర లోక్య నాయక్, సూర్య నాయక్, నల్ల నరసింహ, జగదీష్, చంద్రయ్య, సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# నర్సరీ ని పరిశీలించిన జడ్పీ సీఈవో శోభారాణి

సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 23, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలంలోని గుడిమల్కాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ నర్సరీని మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా జడ్పీ సీఈవో శోభారాణి పరిశీలించారు. ఉపాధి హామీ పథకం ద్వారా నర్సరీలను ఏర్పాటు చేసి మొక్కలను పెంచుతున్నారు. ఈ నర్సరీల పెంపకాన్ని జడ్పీ సీఈఓ శోభారాణి పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. మొక్కలకు ఎటువంటి ఇబ్బంది కలవకుండా సమర్థవంతంగా పెంచాలని సూచించారు. వచ్చే వాన కాలం నాటికి మొక్కల పెంపకం పూర్తి కావాలని తెలిపారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయాన్ని పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే ప్రమోద్ కుమార్, ఎంపీ ఓ జనార్దన్ రెడ్డి, ఉపాధి హామీ ఏపీవో ప్రశాంతి, ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ అనూష, సూపరిండెంట్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# చెన్నకేశవ స్వామి వారి కళ్యాణంలో పాల్గొన్న ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి..

కొండ మల్లేపల్లి, ఏప్రిల్ 23, ప్రజా జ్యోతి: కొండ మల్లేపల్లి మండల పరిధిలోని చెన్నంనేనిపల్లి గ్రామంలో మంగళవారం రోజూ చెన్నకేశవస్వామి కళ్యాణం మరియు సీతారాముల కళ్యాణన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వహించడం జరిగింది. కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి చెన్నకేశవస్వామి వారి కళ్యాణ మహోత్సవలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం గ్రామస్తులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో వారు



పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంత లభిస్తుందని, చెన్నకేశవస్వామి అనుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సలహాదారులు యుగేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, అశ్విన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగ్య నాయక్, రాజు రెడ్డి , నిరంజన్ గౌడ్, మల్లయ్య, కొండల్, శ్రీనయ్య, శ్రీనివాసరెడ్డి, లోకేష్, సతీష్, నాగయ్య, సైదులు, నాగేష్, శేఖర చారి తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థులు ఒత్తిడికి లోనైతే సంప్రదించాలి

**ఆత్మస్థైర్యాన్ని కోల్పోవద్దు**

**ఓటమి విజయానికి బాటలు వేస్తుందని మరువ వద్దు**

నడిగూడెం, ఏప్రిల్ 23 ,ప్రజా జ్యోతి: జిల్లాలోని విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఎవరైనా ఆందోళనకు, ఒత్తిడికి గురైనప్పుడు మానసిక వైద్యున్ని, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులను, ఆరోగ్య సిబ్బందిని సంప్రదించాలి. టెలీ మానస్ టోల్ ఫ్రీ నెంబర్ 14416 కు ఫోన్ చేసి మానసిక వైద్యుల ఉచిత సలహాలు సూచనలు పొందవచ్చునని తెలిపారు. త్వరగా చిరాకు పడడం, ఆసక్తిని కోల్పోవడం, నిద్రలేమి, అపరాధ భావం, నిరాశవాదం, నిస్సహాయత , ఆత్మహత్య చేసుకోవాలనిపించడం, ఒంటరిగా ఉండాలనుకోవడం తదితర లక్షణాలు కనబడితే మానసిక ఒత్తిడికి గురైనట్లు భావించాలని తెలిపారు. ముఖ్యంగా పరీక్షల ఉత్తీర్ణత సమయంలో ఫెయిల్ అయిన విద్యార్థులు ఆందోళన పడవలసిన అవసరం లేదని , సప్లమెంటరీ పరీక్షలలో వారికి విజయం వరిస్తుందని తెలిపారు. అధిక వివరాలకు వైద్య ఆరోగ్యశాఖ మానసిక ఆరోగ్య కార్యక్రమం లో భాగంగా అన్ని గ్రామాలలో ఆరోగ్య కార్యకర్తలను సంప్రదించవచ్చని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఒత్తిడి చేయవద్దని , మార్కులే లక్ష్యంగా చదివే చదువు చదువు కాదని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం త్రిపురవరం వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీప్రసన్న అన్నారు.

# పుస్తక పఠనంతో విజ్ఞానం పెరుగుతుంది

**వేసవి సెలవులు సద్వినియోగం చేసుకోవాలి**

**అవగాహన సదస్సులో వక్తలు**




మిర్యాలగూడ, ఏప్రిల్ 23, ( ప్రజా జ్యోతి ): ప్రపంచ పుస్తక దినోత్సవం, ఆంగ్ల భాషా దినోత్సవ సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బకాల్వాడ గ్రంథాలయంలో ఇంగ్లీషు లాంగ్వేజ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఆంగ్లభాష, పుస్తక అధ్యయనం ప్రాముఖ్యతపై మంగళవారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాల ముగింపు, వేసవి సెలవులు సద్వినియోగం చేసుకోవడం కోసం విద్యార్థులు భాషా పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడం కోసం చదవాల్సిన పుస్తకాల గురించి తెలిపారు. ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి, ఇంగ్లీష్ ఉపాధ్యాయులు ఎం అనిల్ కుమార్, ఉమాశంకర్, జియావుద్దీన్,సైదమ్మ,అనిత సైదులు,లీగల్ లిటరసీ క్లబ్ ప్రభాకర్ విద్యార్థినీ విద్యార్థులకు ప్రపంచ పుస్తక దినోత్సవ సందర్భంగా వారు ప్రచురించిన బాల సాహిత్య పుస్తకాలను బహుకరించారు. ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ పుస్తకం ఆవశ్యకతను ఇంగ్లీష్ ప్రాముఖ్యతను వివరించారు. ఆంగ్లాన్ని ఇష్టపడి నేర్చుకోవడం ద్వారా ప్రపంచ విజ్ఞానాన్ని సులభంగా పొందవచ్చన్నారు. ప్రపంచంలోనే అన్ని భాషల్లోకి అనువదించబడ్డ షేక్స్పియర్ సాహిత్యం చదవాలని సూచించారు.పుస్తక పఠనం పట్ల పిల్లలు, పెద్దలకు అభిరుచిని పెంపొందించడం, ప్రపంచ పుస్తక దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థుల్లో మానవ విలువలు పెంపొందాలంటే షేక్స్పియర్ రాసిన మర్చంట్ ఆఫ్ వెనిస్ లాంటి రచనలను అధ్యయనం చేయాలని సూచించారు. వేసవి సెలవులను వృధా చేసుకోకుండా ఇతర పుస్తకాలను, కథలను, కవిత్వాన్ని ఇతర సాహిత్యాన్ని సెలవుల్లో అధ్యయనం చేయడానికి విద్యార్థులు ప్రయత్నించాలని ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల రీసెంట్ రిఫ్లెక్షన్ కార్యక్రమంలో ఆంగ్ల భాషలో కవిత్వం రాసిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందించారు.

## ఘనంగా హనుమాన్ జయంతి



సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 23, (ప్రజాజ్యోతి) : హనుమాన్ జయంతిని సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మంగళవారం భక్తులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అన్నపూర్ణేశ్వరి మాత ఆశ్రమం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హనుమాన్ విగ్రహంతో భక్తులు ఆశ్రమ నిర్వాహకుడు శంకర్ స్వామి ఆధ్వర్యంలో భారీగా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం కొత్తపేట కాలనీలో హనుమాన్ దేవాలయంలో పూజలు నిర్వహించి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన నర్రి స్వామి కురుమ, ఎంపీపీ గుత్తా ఉమా



ప్రేమ చందర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకుడు దోనూర్ వీరారెడ్డి, బిజెపి మండల కమిటీ అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్, కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి, కొండ్రెడ్డి నరసింహ, వివిధ పార్టీల నాయకులు, యువజన సంఘాల సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ హనుమాన్ జయంతి సందర్భంగా కొత్తపేట కాలనీలోని హనుమాన్ దేవాలయములో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తే చర్యలు తప్పవు

**మున్సిపల్ కమిషనర్**

**పలు దుకాణాల్లో తనిఖీలు**

మిర్యాలగూడ, ఏప్రిల్ 23, ( ప్రజా జ్యోతి ): ప్రభుత్వ నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను వినియోగిస్తే చర్యలు తప్పవని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ ఎం డి. యూసుఫ్ హెచ్చరించారు . మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని కొన్ని దుకాణాలలో తనిఖీ నిర్వహించి సుమారు 30 కిలోల ప్లాస్టిక్ సంచులను స్వాధీనం చేసుకున్నారు. పట్టణంలోని ఇస్లాంపురలోని కిరాణా షాపులు, ఇతర చిన్న దుకాణాలను తనిఖీ చేసి 120 మైక్రోన్ కంటే తక్కువ సాంద్రత ఉన్న ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను వినియోగించవద్దని కోరారు.మొదటి తప్పుగా నిషేధిత ప్లాస్టిక్ సంచులు స్వాధీనం చేసుకున్నామని రెండోసారి



కనిపిస్తే జరిమానా, కేసు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. దుకాణదారులు తమ దుకాణాలకు వచ్చే వినియోగదారులకు గోనె సంచులు గాని,నూలు సంచులు గాని తీసుకు వస్తే విక్రాయిస్తామని అవగాహనా కల్పించాలని, పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలని ఆయన కోరారు. అదేవిధంగా అరటి, మామిడి పళ్ళు నిల్వ చేసే మండిలను తనిఖీ చేశారు. కార్బైడ్, ఇతర రసాయనాలతో పక్వానికి తీసుకు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రకృతి పరంగా పండిన మామిడి పండ్లను విక్రాయించాలని కోరారు. ఆయన వెంట సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, హెల్త్ అసిస్టెంట్ కిరణ్ తదితరులున్నారు.

## షాపులో పదహారు రకాల వస్తువులు నిషేధం

**మున్సిపల్ కమిషనర్ కె. వీరారెడ్డి**



భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి): పట్టణ కేంద్రంలోని షాప్ యజమానులు ఒకసారి వాడిపారేసే 16 రకాల వస్తువులను జులై 1 నుంచి ( కేంద్ర పర్యావరణ,అటవి మంత్రిత్వ శాఖ) ఆదేశాల మేరకు నిషేదిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ కె. వీరారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఇయర్ బడ్స్, బేలున్స్, క్యాండీ, ఐస్క్రీమ్ ల కోసం వాడే ప్లాస్టిక్ పుల్లలు, ప్లాస్టిక్ ప్లేట్లు ప్లాస్టిక్ జెండాలు కప్పులు గ్లాసులు పోర్కు చెంచాలు కత్తులు ట్రేలు ప్లాస్టిక్ స్వీట్ బాక్స్ లు ఆహ్వాన పత్రాలు సిగరెట్ ప్యాక్కెట్లు100 మైక్రాన్ లోపు ఉండే పివిసి బ్యానర్లు మరియు ప్లాస్టిక్ కవర్లు అలంకరణ కోసం వాడే పాలిస్టైరిన్ ( దర్మోకోల్) వంటి 16 రకాల వస్తువులు నిషేధం ప్రకటించారు. ఒకవేళ ఎవరైనా షాప్ యజమానులు వాడిన, వినియోగించిన 500 నుండి 5,000 వరకు జరిమానా విధించబడునని హెచ్చరించారు. కావున షాప్ యజమానుదారులు సహకరించగలరని కోరారు.

## పోరాటాల ఎర్రజెండాను గెలిపించండి

**-సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్**

భూదాన్ పోచంపల్లి, ఎప్రిల్ 23 (ప్రజాజ్యోతి): నిరంతరం కార్మికుల పక్షాన నిలబడి కార్మికులకు ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి పోరాటాలు నిర్వహించే ఎర్రజెండాకు మద్దతు ఇవ్వాలని సీఐటియూ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ అన్నారు. మంగళవారం రోజున ప్రచార కార్యక్రమం సందర్భంగా మున్సిపల్ కార్మికులతో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు వేతనాలను పెంచిన నేటి వరకు పెరిగిన ఏరియర్స్ ను ఇంతవరకు మున్సిపల్ కార్మికులకు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల హక్కుల కోసం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న ఎర్రజెండాను భువనగిరి పార్లమెంటులో ఎంపీగా పోటీ చేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జాంగిర్ ను అధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు రైతు సంఘం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి సీఐటీయూ మాజీ మండల కార్యదర్శి విష్ణు నాయకులు వడ్డేపల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.





## అంగన్వాడి కేంద్రంలో గ్రాడ్యుకేషన్ డే

యాదాద్రి(ఏప్రిల్ 23) వలిగొండ (ప్రజాజ్యోతి న్యూస్):మండల పరిధిలోని టేకుల సోమవారం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో మంగళవారం చిన్నారుల గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ధనమ్మ టీచర్ కే దుర్గా తల్లులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి స్వతంత్ర ఎంపీ అభ్యర్థిగా వెంకటయ్య నామినేషన్

నాంపల్లి,ఏప్రిల్,23(ప్రజా జ్యోతి):భువనగిరి కలెక్టరేట్ కార్యాలయంలో స్వతంత్ర ఎంపీ అభ్యర్థి నాంపల్లి మండలం వడ్డేపల్లి గ్రామానికి చెందిన దీవెన ఫౌండేషన్ చైర్మన్ బుషిపాక వెంకటయ్య మంగళవారం నామినేషన్ వేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తనని గెలిపిస్తే నాంపల్లి మండలానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల,రెవెన్యూ డివిజన్ వచ్చేలా కృషి చేస్తానన్నారు. పార్లమెంటులో ప్రజల సమస్యలపై ప్రజా గొంతుకనవుతానని అన్నారు. ప్రజల మధ్య ఉంటూ ప్రజల అభివృద్ధి తోడ్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పులిగుజ్జు, బాబు,కోరే పరమేశ్,బషిపాక ప్రశాంత్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**ఆంజనేయ స్వామి జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి**

కొండమల్లేపల్లి ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి: కొండ మల్లేపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో,తండాలలో హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ ఆలయలలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఆలయంలో అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు.

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని దుర్గా నగర్ కాలనీలో, కోల్ ముంతల్ పహాడ్ గ్రామంలోని బీసీ కాలనిలో ఆంజనేయ స్వామి దేవాలయంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆంజనేయ స్వామి



జయంతి సందర్భంగా కొండ మల్లేపల్లి మండల ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో శివాజీ యువదళ్ ఆధ్వర్యంలో భారీ శోభ యాత్ర ని డిజె



చప్పుళ్లతో, భక్తి పాటలతో గ్రామ పురవిధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సలహాదారులు యుగేందర్ రెడ్డి, ఎంపీటీసీ రాణి రాజు నాయక్, మాజీ ఎంపిటిసి మాదుగుల యాదగిరి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూడవత్ మంగ్య నాయక్, భరత్, అంజన్, శ్రీను లింగం, దాసు తదితరులు పాల్గొన్నారు.

# మామిడి చెట్టు కొట్టేసిన కొమ్మకు కూడా మామిడికాయలు

నిడమానూరు, ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి):నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం మాడ్గులపల్లి మండలంలోని దేవునిగోపాలపురం గ్రామంలో బెజవాడ ప్రశాంత్ వ్యవసాయం భూమిలోని మామిడి చెట్టుకు మొద్దు(కొమ్మకు) కూడా మామిడికాయలు కాయడంతో పలువురిని ఆశ్చర్యపరిచింది .దీంతోపాటు స్థానికులు ఆ చెట్టును చూడడానికి స్థానిక ప్రజలు తండోపతండా లుగా వస్తున్నారు. ఇదే విధంగా ఇతనికి ఉన్న మూడె కరాల పోలంలోని ఉన్న మామిడి చెట్టును నాటడంతో ఆచెట్టుకు గత నెల రోజుల క్రితం కొమ్మలు కొట్టివేశారు .కొమ్మలు కొట్టివేయగా మిగిలిన మొద్దు(కొమ్మకు) కూడా అడుగుభాగంలో మొద్దుకు(కొమ్మకు) ఒక మామాడి కాయ ,మధ్య భాగంలో మరో కొమ్మ మొద్దకు 25నుంచి 26కాయలు కాయడంతో రైతు ఆశ్చర్యపోతున్నారు. ఈ విషయం ''ప్రజాజ్యోతి''కి సమాచారం అందించగా వచ్చి పరిశీలించారు.





అనంతరం ఈ విషయాన్ని సోషల్ మీడియా ప్రచారం కావడంతో మొద్దు(కొమ్మకు)కు మామిడి కాయలు కాయడం రాలిపోవడం సహజం,కానీ మామిడి చెట్టు మొద్దుకు కూడా కాయలు కాయడం వినడం, చుడండి మొదటిసారి అని పలువురు పేర్కొంటున్నారు. మొద్దు (కొమ్మకు)కు మామిడి కాయలు కాయడాన్ని చూడడా నికి స్థానిక ప్రజలు, పలువురు నాయకులు చూడడాని కి విచ్చేస్తున్నారు. ఈ చెట్టు నాటి నేటికీ సుమారు 08 ఏళ్లు కావస్తోందని రైతు పేర్కొన్నారు. అదేవిధంగా మామిడి చెట్టు మొద్దు(కొమ్మకు)కు కూడా ఇలా కాయలు 20నుంచి 25 కాయలు కాయడం శుభం కలుగుతుంది పలువురు పండితులు చెబుతున్నారు. ప్రతి మామాడి చెట్టుకు మామాలుగా కాయలు కాస్తుం టాయి. కాని చెట్టు కొట్టేసిన కొమ్మకు కూడా ఎన్నో నిండుగా ఇలా చెట్టుకు కాయలు కాయడం ఆశ్చర్యం కలుగిస్తుంది. కానీ మామిడి చెట్టు మొద్దుకు కూడా ఇలా 25 కాయలు కాయడం పలువురిని ఆశ్చర్యపరి చిందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని స్థానికులు పలువురికి సమాచారం అందించడంతో అవునా.. నిజ మేనా అబద్ధమా అని పలువురు అభిప్రాయపడుతున్నా రు. కన్నులతో తిలకించిన తర్వాత నిజమేనే నమ్మినారు.

# బస్ స్టేషన్‌లో దుకాణదారులు అధిక ధరలకు విక్రయిస్తే కేసులు పెడతాం

**ఆర్టీసీ ఈ డి పురుషోత్తం**

మిర్యాలగూడ, ఏప్రిల్ 23, ( ప్రజా జ్యోతి ): ఆర్టీసీ బస్ స్టేషన్ లలో శీతల పానీయాలు,నీటి బాటిల్లు తదితర వస్తువులు అధిక ధరలకు విక్రయించే వ్యాపారులపై క్రిమినల్ కేసులు పెడ్తామని ఆర్టీసి హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పురుషోత్తం హెచ్చరించారు. మంగళవారం మిర్యాలగూడ డిపో ను తనిఖీ చేశారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ వందలాది మంది ప్రయాణికుల నుండి అధిక ధరలపై కూల్ డ్రింక్స్, వాటర్ బాటిల్స్ అమ్ముతున్నారని ఫిర్యాదులు వచ్చాయని ఎండి సజ్జనార్ జూమ్ కాన్ఫరెన్స్ లో పేర్కొన్నారని,వారి ఆదేశాలమేరకు





బస్ స్టేషన్ ఆవరణలోని వ్యాపారులు ప్రయాణికులకు ఎమ్మార్పి కాకుండా అధిక ధరలకు విక్రయించి ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని ఆయన అన్నారు. అదేవిధంగా మహాలక్ష్మి పథకం కింద గత నెల వరకు 47 లక్షల మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించగా నేడు 55లక్షలకు చేరారని ఆయన అన్నారు.

**ఆర్టీసీని అగ్రస్థానంలో నిలపాలి:-**

మిర్యాలగూడ ఆర్టీసీ డిపో, బస్ స్టేషన్ తనిఖీ అనంతరం డిపోలో మార్చి నెలలో అత్యధిక ఆదాయం సాధించిన కండక్టర్లు, కెఎంపీఎల్ సాధించిన డ్రైవర్లు 20 మందిని ఈడి పురుషోత్తం ఘనంగా శాలువాలతో సన్మానించి, క్యాష్ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షే లక్ష్యం కింద నల్లగొండ రీజియన్ లో రూ.8లక్షలు సాధించాలని కోరారు. కార్మికులు, ఉద్యోగులు, అధికారులు సమన్వయంతో పని చేసి ఆర్టీసీ ని అగ్రస్థానంలో నిలపాలని కోరారు. సమావేశంలో నల్లగొండ రీజినల్ మేనేజర్ శ్రీదేవి, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్)మాధవి, స్థానిక డిఎం బి. పాల్, అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ భారతిబాయి, ఎంఎఫ్ పి. యాదగిరిలున్నారు.అనంతరం డిపోలో మొక్కలు నాటారు.



# వాసవి రైస్ ఇండస్ట్రీస్ ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు

నాగారం ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి: మండల పరిధిలోని వర్ధమానకోట గ్రామంలోని వాసవి రైస్ ఇండస్ట్రీస్ ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని ధాన్యం దిగుమతులకు హమాలీలను ఎక్కువ సంఖ్యలో పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు.మిల్లు ఆవరణలో ఉన్న ధాన్యం లారీలను పరిశీలించిన కలెక్టర్ దిగుమతి చేసుకోక పోవడానికి గల కారణాలను మిల్లు యజమాని పాలెపు లక్ష్మయన అడిగి తెలుసుకున్నారు. ధాన్యాన్ని దిగుమతి చేయకుండా అలా ఉంచడం, దిగుమతి కొరకు కూలీలు ఎక్కువగా లేకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మిల్లు యజమానులు ఇలా నిర్లక్ష్యం వహిస్తే తగు చర్యలు తీసుకోవాల్సి వస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపాలని అలాగే అదే రోజు టాబ్ ఎంట్రీ జరగాలని కలెక్టర్ పేర్కొన్నారు. రైస్ మిల్లును పరిశీలించి పెండింగ్ లో ఉన్న సీఎంఆర్ వెంటనే పూర్తిచేయాలని మిల్లు యజమాని పి లక్ష్మయ్యను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ బ్రహ్మయ్య ఏపీఎం శోభారాణి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు దారి కల్పించాలని, ఇటుక బట్టీలు తొలగించాలంటూ వినతి



మిర్యాలగూడ, ఏప్రిల్ 23, ( ప్రజా జ్యోతి ): గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ల కాలనీకి దారి ఏర్పాటు చేయాలని, విపరీతమైన కాలుష్యం వెదజలుతున్న సమీపంలో ఇటుక బట్టిలను తొలగించాలని మంగళవారం మిర్యాలగూడ తహసీల్దార్ హరిబాబు కు కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ శివారులో గత ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో దాదాపు 400 కుటుంబాలు నివాసం ఉంటున్నాయని, డబుల్ బెడ్ రూమ్ కాలనీ నిర్మించినప్పటికీ సరైన రహదారి ఏర్పాటు చేయలేదని దీంతో తాము అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామనిఅన్నారు. వర్షాకాలం వస్తే తమ పరిస్థితి అగమ్య గోచరంగా మారుతుందని అన్నారు. వీటితోపాటు సమీపంలో ఏర్పాటు చేసిన ఇటుక బట్టీల వలన విపరీతమైన దుమ్ము, బూడిద ఇళ్లల్లోకి వస్తుందని, నీటిలో,ఆహార పదార్థాలలో కలిసి అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలనీకి దారి ఏర్పాటు చేయటంతో పాటు, ఇటుక బట్టీలను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ భార్గవ్ రెడ్డి, రామకృష్ణ, యశ్వంత్,ఇమ్రాన్,రాశి తదితరులు పాల్గొన్నారు.

# తల్లితండ్రుల మధ్య విభేదాలె పిల్లల పాలిట శాపంగా మారిన వైనం

గరిడేపల్లి ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి): తల్లితండ్రుల మధ్య విభేదాలే పిల్లల పాలిట శాపంగా మారిన సంఘటన మంగళ వారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రాయినిగూడెం గ్రామంలో జరిగింది.బాలల పరిరక్షణ సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం పాలకీడు మండలం గుడుగుంట్ల పాలెం గ్రామానికి చెందిన చింతలచెర్వు సతీష్, లక్ష్మి దంపతులకు ముగ్గురు పిల్లలు ఉన్నారని, వారి మధ్య విభేదాలు తలెత్తడంతో తల్లి పిల్లలను తండ్రి వద్దే వదిలేసి వెళ్లిం దని అన్నారు.దీంతో తండ్రి మద్యానికి బానిసై పిల్లలను పట్టిం చుకోకపోవడంతో ఆ పిల్లల బాగోగులు వారి నాయనమ్మ రామ తిలకం చూసుకుంటుందని, రామ తిలకం కూడా వృద్ధు రాలు కావడం,తన మానసిక స్థితి బాగలేకపోవడం,దిక్కుతోచని స్థితిలో పిల్లలను ఊరూరూ త్రిప్పి భిక్షాటన చేయిస్తూ జీవనాన్ని సాగిస్తుందని అన్నారు.కాగా మంగళవారం ఉదయం వారి నాయనమ్మ పిల్లలను భిక్షాటన చేయిస్తుండగా గ్రామస్తులు 100 డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు అక్కడకు చేరుకొనీ వారిని అదుపులోకి తీసుకుని చైల్డ్ వెల్ఫేర్ అధికారులకు సమాచారం అందించడంతో వారు రాయినిగూడెం చేరుకొని పిల్లలను సూర్యాపేట బాల సదనాని కి తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలల పరి రక్ష ణ అధికారులు రవి కుమార్, సాయి త్రిలోక్, మీరా, అంగన్వాడి టీచర్, పోలీసులు తలితరులు పాల్గొన్నారు.

